# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## ఫిర్యాదులపై సత్వర స్పందన

### -సమస్యలపై ఆలస్యం చేయొద్దని జిల్లా ఎస్పీ ఆదేశం



తిరుపతి,జనవరి 19ప్రభాతవార్త: ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులపై సత్వర స్పందన ఉండాలని, పోలీసు అధికారులు సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయొద్దని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్పష్టం చేశారు. దివ్యాంగులు, వృద్దులు, మహిళల ఎ పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని నిర్ధేశించారు. సోమవారం తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో " మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు కార్యాలయంలో జిల్లానలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వాటన్నిటినీ స్వయంగా పరిశీలించి బాధితులతో మాట్లాడారు. సమస్యలన్నిటినీ సత్వరం పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అదనపు ఎస్పీ రవిమనోహరచారి, డిఎస్పీలు, సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## డిజిటలైజేషన్ దిశగా టిటిడి విద్యాసంస్థలు

### -టిటిడి ఈఓ సింఘాల్



తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి విద్యాసంస్థల్లో డిజిటలైజేషన్ దిశగా కార్యాచరణ సిద్దం చేయాలని టిటిడి ఈఓ అనిల్ కుమార్‌సింఘాల్ అధికారులను ఆదేశించారు. ఇందుకు ఇంట్రాక్టివ్ ప్యానల్ బోర్డులు, కంప్యూటర్లు, ప్రింటర్స్, నెట్‌వర్కింగ్, మెటిరీయల్, సిసికెమెరాలు సిద్దం చేయాలన్నారు. టిటిడి కళాశాలలు,పాఠశాలల్లో అధునిక వసతులు, అదనపు వసతి, అదనపు తరగతి గదులు,మినీ సమావేశం మందిరం తదితర మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి విద్యాదానంట్రస్ట్‌పై ఆయన జెఈఓ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇ సత్యనారాయణ డిఈఓ వెంకటసునీలు, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షించారు. టిటిడి పాలకమండలి సబ్‌కమిటీ 22 ప్రతిపాదనలు ఇచ్చిందని, వాటిని అమలుచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

# సమస్యలకు నాణ్యమైన పరిష్కారం

### - కలెక్టర్ సుమిత్‌కుమార్



చిత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త: ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు హాజరై ప్రజల నుండి సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ అర్జీలను సకాలంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పెండింగ్‌లో వున్న బియాండ్ ఎస్ఎస్ఎలను శ్రద్ద పెట్టి పరిష్కరించేలా చూడాలన్నారు. అలాగే తమ శాఖ పరిధిలో లేని ఫిర్యాదులను సత్వరం సంబంధిత అధికారులకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ నరేంద్రపాడెల్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్లు కరుణకుమారి, విజయలక్ష్మిలు, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, అర్బన్ తహసిల్దారు కులశేఖర్, కలెక్టరేట్ ఏఓ వాసుదేవన్‌లు హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

### సిఎం చంద్రబాబు చొరవతో

# వీక్లీ రైళ్లకు స్టాపింగ్

### - ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం, జనవరి 19 ప్రభాతవార్త



బెంగళూరు - పశ్చిమబంగా మధ్య తిరిగే వారాంతపు రైళ్లకు సిఎం చంద్రబాబు నాయుడు చొరవతో కుప్పంలో స్టాపింగ్ కేటాయించారని ఆర్టీసీవైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా చైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో బెంగళూరు - బాలుర్‌ఘాట్ మధ్య తిరిగే వీక్లీ రైలుకు ఘనంగా పూజా కార్యక్రమాలను కూటమి నేతలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న ప్రధాని మోడీ వీక్లీ స్పెషల్ ట్రైన్లను లాంఛనంగా ప్రారంభించారన్నారు. బెంగళూరు - బాలుర్‌ఘాట్ రైలుతో పాటు కుప్పంలో బెంగళూరు - అలిపుర్దార్, బెంగళూరు - రాధికాపూర్ ఎక్స్‌ప్రెస్‌రైళ్లు కూడా ఆగుతాయన్నారు. ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు చొరవతో కుప్పం రైల్వే స్టేషన్ అమృత్‌భారత్ పథకంలో అభివృద్ధి చెందుతోందన్నారు. ముున్ముందు మరిన్ని రైళ్ల స్టాపింగ్‌కు సిఎం చర్యలు చేపడ్తారన్నారు. ఈసందర్భంగావారు సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కళ్యాణ్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, రైల్వే ఉన్నతాధికారులకుకృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యుడు రాజ్‌కుమార్,మునిసిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కౌన్సిలర్లు వేలు, జిమ్‌దాము, సోమశేఖర్, నేతలు సత్యేంద్రశేఖర్, ఆర్‌ఆర్ రవి, సాయిమాతా సేవా ట్రస్ట్ జగదీష్‌బాబు, కార్పొరేషన్‌డైరెక్టర్ వేణు, తిరుమగళ్, బాబు, హేమాంబర గౌడు, కాణిపాకండైరెక్టర్ నరేష్, గిరిధర్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద డప్పు కళాకారులు ధర్నా





పుత్తూరు రూరల్, జనవరి 19 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం (కేవీపీఎస్ అనుబంధం) ఆధ్వర్యంలో డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద డప్పు కళా కారులు పలక దరువులతో కలెక్టరేట్ దద్దరిలేలా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఏపీడీకేఎస్ జిల్లా అధ్యక్షుడు దూడల రఘు అధ్యక్షత వహించారు. అనంతరం డప్పు కళాకారుల సమస్యలపై 12 డిమాండ్లు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌డప్పు కళాకారుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ ఇప్పటికి 60 సంవత్సరాలు అవుతున్నా డప్పు కళాకారులకు పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. ఆరోగ్య బీమా, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాథ్ ఈ ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్,డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు మధు, ప్రభా కర్, భాస్కర్, వెంకటముని,

# వన్యమృగాల ఉసురుతీస్తున్న వేటగాళ్ళు..!

## ఉచ్చులో పడి ఏనుగు మృతి

గంగవరం, జనవరి 19, ప్రభాతవార్త : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పలమనేరు నియోజకర్గం చుట్టూ ఉన్న కౌండిన్య అభయారణ్యం నుండి ఏనుగులు పంట పొలాల వైపు రాకుండా ఇటీవల ముసలిమడుగు సమీపంలో రూ.50 కోట్ల నిధులు కేటాయించి కుంకీ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసి కౌండిన్య అభయారణ్యాన్ని సంరక్షించడం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే..కీలపట్ల అటవీ ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి వేటగాళ్ళ విద్యుత్ ఉచ్చులో పడి ఓ భారీ మదపుటేనుగు బలైన హృదయ విదారక సంఘటన ఇది.వివరాల్లోకి వెళ్ళితే..మండలంలోని కల్లుపల్లె సమీపంలోని పెద్దపంజాణి మండలం కోగిలేరు రెవెన్యూ పరిధిలో సమీపంలో గల కీలపట్ల అటవీ ప్రాంతంలో సోమవారం ఉదయం గజరాజు మృతదేహాన్ని పశువుల కాపర్లు గుర్తించారు.అటవీశాఖ అధికారులకు,పోలీసులకు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న పలమనురు అటవీశాఖ అధికారి నారాయణ,గంగవరం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి అటవీశాఖ అధికారులు జిల్లా అటవీశాఖ అధికారి సుబ్బరాజుకు సమాచారం ఇవ్వడంతో ఆయన వెంటనే ఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యమృగాల వేట కోసం ఈ ప్రాంతానికి చెందిన కొందరు వేటగాళ్ళు విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేయడంతో ఆదివారం అర్ధరాత్రి నీటి కోసం,మేత కోసం వచ్చిన గజరాజు వేటగాళ్ళు అమర్చిన విద్యుత్ ఉచ్చులో పడి మృత్యువాత పడినట్లు ఆయన పేర్కొన్నారు.మృతి చెందిన గజరాజు మృతదేహానికి మంగళవారం పంచనామా నిర్వహించి,అనుమానస్పదంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రెండు నెలలు క్రితం స్వయంగా వచ్చి కుంకీ ఏనుగుల స్థితిగతులను వాటి వసతీరు అటవీశాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణను పరిశీలించి వెళ్ళిన తరువాత కూడా వేటగాళ్ళు మాత్రం తమ స్వార్థం కోసం ఎంతటి వన్య మృగానైనా అక్రమార్కులు అమర్చిన విద్యుత్ ఉచ్చుకు బలి చేసి వేట మాంసాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్న సంఘటన మాత్రం యదావిధిగా కొనసాగుతుండడం గమనార్హం.



వేటగాళ్ళ ఉచ్చులో పడి మృతి చెందిన గజరాజు

# నెలాఖరులో సిఎం కుప్పం పర్యటన

### - అధికారులతో కలెక్టర్ సుమిత్‌కుమార్ సమీక్ష



చిత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త: సిఎం నారా చంద్రబాబునాయుడు ఈ నెలాఖరులో కుప్పం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని, ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఎఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ సిఎం పర్యటన ముందస్తు ఏర్పాట్లపై కడా పిడి వికాస్ మర్మత్, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సామాజిక భద్రతా పెన్షన్లు కుప్పం నియో జకవర్గంలో సిఎం చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని, సిఎం పలు అబివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారన్నారు. ఈ కార్యక్రమంలో 500 మంది మహిళా సంఘాల ప్రతినిధులకు రుణాలు అందజేయడం జరుగుతుందని, అలాగే పలు పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు జరుగుతాయని, కుప్పం బాలికల హాస్టల్ ప్రారంభోత్సవంను సిఎం పాల్గొంటారన్నారు. అలాగే 5 వేల మందికి ఈ-సైకిల్ అందిస్తారని, రూ.30 కోట్ల ఉపాధి నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నారన్నారు. ఇందుకు సంబంధించి నివేదికలను శుక్రవారంలోపు అందజేయాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్‌కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వ్యవసాయ కళాశాలలో జాతీయ సదస్సు

తిరుపతి విద్య,జనవరి 19 ప్రభాత వార్త



ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో తెగుళ్ల శాస్త్ర విభాగము, ఇండియన్ ఫైటో ప్యాథలాజికల్ సొసైటీ, సొసైటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైంటిస్ట్ ఆధ్వర్యంలో నేటి నుంచి జాతీయ సదస్సు , సింపోసియం 20,21 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం రెడ్డి శేఖర్ తెలిపారు.ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం ప్రస్తుత తరుణంలో వివిధ పంటలను ఆశిస్తున్న తెగుళ్ల సమస్యలు వాటి కారకాలు,వాటి నివారణ కు చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ విధానాల గురించి చర్చించడం జరుగుతుందని ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి వర్సిటీ ఉన్నత అధికారులు పాల్గొంటా రని,వియత్నాం దేశం నుండి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ గుయన్ డాక్ కోవా, షిమోగా వ్యవసాయ వర్సిటీ మాజీ ఉపకులపతి డాక్టర్ ఎంకే నాయక్ తో పాటు దేశవ్యాప్తంగా పంటల తెగుల యాజమాన్యానికి సంబంధించిన శాస్త్రవేత్తలు ఎనిమిది రాష్ట్రాల నుంచి పీజీ పీహెచ్డీ పరిశోధక విద్యార్థినీ విద్యార్థులు వివిధ వ్యవసాయ వర్సిటీల అధ్యాపకులు శాస్త్రవేత్తలు పాల్గొని పంటల తెగుల యాజమాన్యానికి సంబంధించినటువంటి వివిధ అంశాలలో వారు చేపట్టిన పరిశోధన ఫలితాలను వివరించడం జరుగుతుందని కార్యక్రమ కో కన్వీనర్లు డాక్టర్ కె వేమన,డాక్టర్ ఎం రెడ్డి కుమార్,ఈ సదస్సు ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎంకే జ్యోత్స్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎం ప్రదీప్ తెలియజేశారు.

## 22న శివరాత్రి సమీక్ష



శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఫిబ్రవరి 10 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఈ నెల 22న జిల్లా కలెక్టర్, ఎస్పిలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. ప్రతి ఏడాది పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో ఏర్పాటు చేసే సమీక్షలో చాలి చాలనీ స్థలం ఎవరు ఏం చెబుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉండేది. అయితే ఈ ఏడాది ఇఓ డి.బాపిరెడ్డి ఈ విధానాలకు స్వస్తి చెప్పారు. ఈ సారి సమీక్షా సమావేశాన్ని బ్రహ్మగుడి వద్ద విశాలమైన స్థలంలో ఏర్పాటు చేస్తున్నారు. సమీక్షా ఓపెన్‌గా నిర్వహించనున్నారు.

**ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు:**

గత ఏడాది శివరాత్రి సందర్భంగా రోడ్లకు సింగారులు అద్దారు. పలు రోడ్లను వెడల్పు చేసారు. అయితే ఈ సారి ఎన్నో అభివృద్ధికార్యక్రమాలు చోటు చేసుకున్నాయి.ఎన్నో సంస్కరణలకు అవకాశం కల్పించారు.ముఖ్యంగా గిరి ప్రదక్షిణ రోడ్డు పెండింగ్‌లో ఉన్న 7కిలో మీటర్లు పూర్తి చేసారు.అంతేకాక ఈ ఏడాది ఆలయం లోపల ఎలాంటి కౌంటర్లు లేకుండా 8 కౌంటర్లను ప్రాకారానికి బయటే ఏర్పాటు చేసారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. ఇక సాంస్కృతిక వేదికను ప్రత్యేక తరహాలో తీర్చి దిద్దనున్నారు.

**గతానుభవాలతో ఈ ఏడాది చర్యలు తీసుకోవాలి!**

గత ఏడాది శివరాత్రిలో పలు లోపాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమాలు పేలవంగా సాగాయి. అతిథుల్లేక వెల వెల బోయింది.ఇక ఊరేగింపుల్లో కూడా జోష్ లేదు.ఎంఎల్ఏ చొరవ చూపి అన్ని రాష్ట్రాలకువెళ్ళి అతిధులను ఆహ్వానించారు. కానీ సత్ఫలితం లేదు.గత ఏడాది క్యూలైన్ల ఏర్పాటు అద్భుతంగా రూపకల్పనే చేసి సుదర్శనం కల్పించారు.అయితే పూల సొబగులు కొత్తదనం అన్నారు.కానీ భక్తులకు నచ్చలేదు.లక్షలకు లక్షలు వెచ్చించారు.కానీ దానికి తగ్గ ఫలితం దక్కలేదు. ప్రతి సారి సమీక్షల్లో దర్శనాలు,క్యూలైన్లు,ఏర్పాట్లుకే పరిమితమౌతున్నారు. గత ఏడాది సమీక్షల్లో సాక్షాత్తు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,జిల్లా కలెక్టర్‌కు మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి అడ్డంగా ఉన్న భవనాన్ని శివరాత్రి ప్రారంభం లోపలు తొలగించాలని ఆదేశించారు. ఏడాఇ అయినా అతీగతి లేదు. ఆ ఫైల్ కదులుతూనే ఉంది.దేవస్థానం సమీక్ష జరిపినపుడల్లా ఎంఎల్ఏ అడ్డంకిగా ఉన్న భవనాన్ని తొలగించేస్తున్నామని ప్రకటిస్తున్నారు. కానీ ఆచరణ ఎప్పుడో ముక్కంటీశునికే ఎరుక.సమీక్షల్లో అజెండాపై ప్రతి ఏడాది చర్చించటమే కానీ సమీక్షల్లో కొత్తదనం ఉండాలని భక్తులు కోరుకుంటున్నారు.

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సుప్రీంలో ఊరట

### -తుది తీర్పు వచ్చేవరకు ముందస్తు బెయిల్ ఖరారు



తిరుపతిరూరల్, జనవరి19 ప్రభాతవార్త: మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి సుప్రింకోర్టులో కీలక ఊరట లభించింది. కేసు విచారణలో జాప్యం చేస్తున్న ప్రాసిక్యూషన్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం, గతంలో ఇచ్చిన మధ్యంతర ముందస్తు బెయిల్ ఉత్తర్వులను ఖరారు చేసింది. దీంతో తుది తీర్పు వెలువడే వరకు మోహిత్‌రెడ్డిని అరెస్ట్ చేయరాదని స్పష్టం చేసింది

**ప్రాసిక్యూషన్‌పై కోర్టు ఆగ్రహం**

కౌంటర్ దాఖలకు నెలలు తరబడి సమయం తీసుకున్న ప్రాసిక్యూషన్, అదనంగా మరిన్ని నెలలు కోరడాన్ని ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. విచారణను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నట్లుగా వ్యాఖ్యానిస్తూ ఆటను సాగదీయాలనే ప్రయత్నంలా ఉంది' అంటూ ఘాటుగా వాఖ్యలు చేసినట్లు సమాచారం.

# ఉమ్మడిజిల్లాను వణికిస్తున్న గజరాజులు

### తిరుమల,పాకాల,చంద్రగిరి, పలమనేరు అడవుల్లో గుంపులు



ప్రభాతవార్త-తిరుపతి

శేషాచలం రిజర్వు అటవీప్రాంతంతో బాటు కౌండిన్యఅభయారణ్యం విస్తరించిన ఉమ్మడి చిత్తూరుజిల్లాను వేసవికాలం ఆరంభానికి ముందే గజరాజులు వణికిస్తున్నాయి. ఒకటి రెండు కాదు... ఏకంగా ఐదారుపైగా పదివరకు ఏనుగులు గుంపుగా అడవిని వదలి గ్రామాల బాట పడుతున్నాయి. తిరుమల అటవీప్రాంతాన్ని ఏనుగులు సామ్రాజ్యంగా మార్చుకుని సంచరిస్తున్నాయి. ఇప్పటికే తిరుపతి జిల్లాలో చంద్రగిరి, మామండూరు, కరకంబాడి ప్రాంతాల్లో ఏనుగులు సంచారం మొదలయ్యాయి. చిత్తూరుజిల్లాలో యాదమరి, పలమనేరు, పెద్దపంజాణి,పాకాల ప్రాంతాల్లోనూ ఏనుగులు అటవీప్రాంతాలకు సరిహద్దుల్లో ఉన్న పంటపొలాలపై దాడిచేసి చెరకు, మామిడి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇక తిరుమల నుండి తిరుపతికెళ్ళే మొదటిఘాట్‌లో,సోమవారం వేకువజామున పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం వద్ద గుంపులుగా సంచరిస్తుండటంతో ఏనుగుల భయంతో వణికిపోతున్నారు. ఏనుగులు గుంపులుగా అటవీప్రాంతంలో రోడ్డును దాటుతుండటంతో ఎప్పుడు ఎలా వచ్చి దాడిచేస్తాయనే భయపడుతున్నారు. గత వారం తిరుమల మొదటిఘాట్‌లో ఏనుగుల ఆర్చి సమీపంలో గుంపుగా ఏనుగులు రోడ్డుదాటుతుండటంతో అటుగా వచ్చిన ద్విచక్రవాహనదారులు, వాహనదారులు భయపడిపోయారు. గుంపునుండి ఓ ఏనుగు ఘాట్‌రోడ్డుమీదికి రావడంతో మరింత వణికిపోయారు. సమాచారాన్ని టిటిడి విజిలెన్స్‌కు, అటవీశాఖకు తెలియజేయడంతో ఏడవమైలు, మోకాళ్ళపర్వతం వద్దఉన్న సెక్యూరిటీ సిబ్బంది అక్కడకు చేరుకుని ఏనుగులను అడవిలోకి తరిమేందుకు వాహనాల హారన్లు, గట్టిగా కేకలు, వాహనాల హెడ్‌లైట్ల వెలుగును ప్రసరింపజేయడంతో అవి వెనక్కివెళ్ళాయి. పాకాలమండలంలో ఒంటరి ఏనుగు సంచారంతో ఆయా గ్రామాల ప్రజలు భయపడతున్నారు. నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో అటవీసరిహద్దు గ్రామాల్లో, ప్రాంతాల్లో ,తిరుమల ఘాట్‌రోడ్డులో ఏనుగులు సంచారం మొదలవడంతో అటవీశాఖ అధికారులు, టిటిడి అధికారులు ప్రజలకు తగిన జాగ్రత్తలు తెలియజేస్తున్నారు. ఎవరూ కూడా ఒంటరిగా అడవిలోకి వెళ్ళవద్దని, సరిహద్దు పొలాలవైపు వెళ్ళరాదని ,గుంపులుగా వెళ్ళాలని హెచ్చరిస్తున్నారు. వేసవికి ముందే ఏనుగులు అడవిలో దారిమళ్ళి ఇలా జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. గుంపులుగా సంచరించే సమయంలో ఏనుగులను ఏమీ అనకపోతే వాటిదారిన అవి వెళ్ళిపోతాయని, ఏనుగులకు మనుషులు కూడా కనిపించరాదని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా వ్యాప్తంగా ఏనుగులు సంచారం మొదలవడంతో భయంతో వణికిపోతున్నారు. శేషాచలంలో మామండూరు నుండి పాపవినాశనం, శిలాతోరణం, శ్రీవారి పాదాలు, భాకరాపేట, చంద్రగిరి, రంగంపేట, బీమవరం, యర్రావారిపాళెం ప్రాంతాల్లోని అడవుల్లో ఏనుగులు సంచారం ఉంది. ఈ ఏనుగులు ఆహారం వెదుక్కుంటూ దారితప్పి ఇలా పంటపొలాలపై, నీటికోసం సమీపంలోని మడుగులు, చెరువుల వద్దకు వస్తుంటాయి.

# ఎస్వీయూ న్యాయవిభాగంలో నిబంధనలకు తూట్లు!

### రోజురోజుకీ వివాదాస్పదంగా మారుతున్న ఓ అకడమిక్ కన్సల్టెంట్ వ్యవహారం!!





తిరుపతి విద్య,జనవరి 19 ప్రభాత వార్త

ఎస్వీయూ న్యాయవిభాగంలో ఓ అకడమిక్ కన్సల్టెంట్ వ్యవహారం రోజురోజుకీ వివాదాస్పదంగా మారుతోంది. యూనివర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా ఒకే సమయంలో అకడమిక్ కన్సల్టెంట్గా, న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.యూనివర్సిటీ నిబంధనల ప్రకారం అకడమిక్ కన్సల్టెంట్గా పనిచేసే ఉద్యోగి ఇతర వృత్తులు లేదా ఉద్యోగాల ద్వారా ఆదాయం పొందరాదని,ఇందుకు సంబంధిం చిన డిక్లరేషన్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఈ నిబంధ నలను ఉల్లంఘిస్తూ, సంబంధిత ఉద్యోగి న్యాయవాదిగా కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లు విద్యార్థి సంఘాలు గుర్తించాయి.అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా బార్ కౌన్సిల్ నిబంధనలను కూడా అతిక్రమిస్తూ న్యాయ కళాశాల టైమింగ్స్ ను తనకు అనుకూలంగా మార్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. యూనివర్సిటీలోని అన్ని కాలేజీలు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నడుస్తుండగా, వర్సిటీలోని న్యాయ కళాశాల మాత్రం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే నిర్వహిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ అండదండలు తనకు ఉన్నాయంటూ సమస్యలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు.యూనివర్సిటీ అధికారులు తనపై ఎలాంటి చర్యలు తీసుకోలేరని ఎదురు తిరిగితే రిజిస్ట్రార్ కార్యాలయంపై ధర్నాలు చేయిస్తామని బెదిరిస్తున్నాడని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, 2024లో ఖిన్యాయోత్సవ పేరుతో ప్రైవేటు యూనివర్సిటీలో ఆరు లక్షలు వసూలు చేసి, అందులో సగం మాత్రమే ఖర్చు చేసి మిగిలిన మొత్తాన్ని ఫేక్ బిల్లుల ద్వారా దారి మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయని వారు చెబుతున్నారు. ఓ రిటైర్డ్ ప్రొఫెసర్ అండ దండలతో విద్యార్థి పేరుతో జాయింట్ అకౌంట్స్ ఓపెన్ చేసి ఆ డబ్బులు డ్రా చెయ్యడానికి సదరు విద్యార్థిని బెదిరించి ఖాళీ చెక్కులపై సంతకాలు చేయించనట్టు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.గత ఐదేళ్లలో ఖర్చుట్టిన ప్రతి బిల్లుపైన విచారణ జరపాలని, దీనిపై అప్పట్లో విద్యార్థులు ఆర్టీఐ దాఖలు చేయడంతో కొంత మొత్తాన్ని తిరిగి చెల్లించినట్లు సమాచారం. తన అక్రమాలను ప్రశ్నించిన ఒక విద్యార్థిని ప్రాక్టికల్స్ లో మార్కులు వేయకుండా,సంతకాలు పెట్టకుండా వేధించాడని ఆరోపణలు ఉన్నాయి.

**ఆధారాలతో మంత్రి నారా లోకేష్ ను కలుస్తాం.**

ఇటీవల 45 మంది అకడమిక్ కన్సల్టెంట్ల తొలగింపులో సైతం అతని పాత్ర ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆయన వ్యవహార శైలిపై వర్సిటీలో అధికారపార్టీకి సన్నిహితులుగా ఉన్న అనేక మంది అధిష్టానానికి ఫిర్యాదు చేశారని, తాము సైతం పక్కా ఆధారాలతో త్వరలోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలుస్తామని అన్నారు. ఇకనైనా వీ సి కమీటీ వేస్తారా.... లేక లాలూచి పడుతారా... అని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు.

## పోలీసు శాఖకు ఏఆర్ విభాగం వెన్నుముక

– ఏఆర్ ఎఎస్పీ దేవదాసు



**చిత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త:** పోలీసు శాఖకు ఏఆర్ విభాగం వెన్నుముక లాంటిదని ఏఆర్ ఎఎస్పీ దేవదాసు పేర్కొన్నారు. జిల్లా సాయుధదళ పెరేడ్ గ్రౌండ్‌లో సోమవారం ఏఆర్ ఎఎస్పీ దేవదాసు ఏఆర్ పోలీసు సిబ్బంది, అధికారుల వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఆర్ అధికారులతో ఏఆర్ ఎఎస్పీ దేవదాసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఆర్ ఎఎస్పీ దేవదాసు మాట్లాడుతూ 15 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఏఆర్ పోలీసులు, సిబ్బందికి వివిధ రకాల నైపుణ్యాలను పునఃసమీక్షించి వాటిలో నిష్ణాతులు చేయడం జరుగుతుందన్నారు. ఏఆర్ బలగం జిల్లా బలగానికి వెన్నుముక లాంటిదని, వీరి ఉద్యోగం వైవిధ్యభరితమే కాకుండా కష్టతరమన్నారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమంలో జనరల్ డ్యూటీ చేసి సిబ్బందితో పాటు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వింగ్, సెక్యూరిటీ వింగ్, గన్‌మ్యాన్‌లు, డాగ్ స్క్వాడ్, బ్యాండ్ మొదలైన విభాగాల్లో వున్న సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ మహబూబ్‌భాషా, ఆర్ఐలు సుధాకర్, చంద్రశేఖర్, వీరేష్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు గ్రీవెన్స్‌కు 23 సమస్యలు



**చిత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ తుషార్ డూడి నిర్వహించిన పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి 23 సమస్యలు వచ్చాయి. ఈ సమస్యలను పరిశీలించిన ఎస్పీ తుషార్ డూడి క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుషార్ డూడితో పాటు ఆపరేషన్స్ ఎఎస్పీ, ఇన్‌ఛార్జీ అడ్మిన్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్‌లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా భూతగాదాలకు సంబంధించి 7, ఆస్తి తగాదాలు 5, ఆర్థిక లావాదేవిలు 4, కుటుంబ తగాదాలు 3, సైబర్ క్రైమ్‌కు సంబంధించి ఒక ఫిర్యాదు అందాయి.

## పాడి రైతులకు విస్తృతంగా అవగాహన

– పశువైద్య శిబిరాల గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్



**చిత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త:** పాడి రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ పశువైద్య శిబిరాలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుండి ఈ నెల 31వ తేదీ వరకు జిల్లాలోని 32 మండలాల పరిధిలో 697 గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించడానికి ఏర్పాట్లను పశుసంవర్ధకశాఖ చేపట్టిందన్నారు. ఈ వైద్య శిబిరాల్లో పశు వైద్య చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, కృత్రిమ గర్భధారణ సేవలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, పశుసంవర్ధకశాఖ జెడి ఉమామహేశ్వరీ, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఒడి ఆశ్రమానికి వృద్ధుడు



**గుడిపాల, జనవరి 19 ప్రభాతవార్త:** గుర్తు తెలియని అనాధ వృద్ధుడిని అమ్మఒడి ఆశ్రమానికి తరలించినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. మండల పరిధిలోని కమ్మతిమ్మపల్లి పంచాయతీ రాగిమానుపట్టెడ గ్రామం మర్రిచెట్టు వద్ద 70 సంవత్సరాల ఓ వృద్ధుడు మూడు రోజులుగా వున్నట్లు గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్ఐ రామ్మోహన్ అక్కడికి సిబ్బందితో వెళ్ళి విచారిస్తే ఆ వృద్ధుడు వివరాలు తెలిపే పరిస్థితిలో లేదని, ఆపై ఆ వృద్ధుడిని స్టేషన్‌కు తీసుకువచ్చి అమ్మఒడి ఆశ్రమ నిర్వాహకులకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.

## పాడి రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**కల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను. సద్వినియోగం చేసుకోవాలని కల్లూరు పశువైద్య కేంద్రం అధికారి ప్రదీప్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ తలారివారిపల్లెలో సోమవారం పశువైద్యాధికారి ప్రదీప్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పశువులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పశుపోషణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు, నరసింహులు కేశవ, ఏహెచ్‌ఓలు, దాము పురుషోత్తం, మురళి, ప్రకాష్, పాడి రైతులు పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య నాగ నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**యర్రావారిపాలెం, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త, సీనియర్ రాజకీయ నాయకుడు నాగ నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మధ్య బోడేవాండ్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి అభిమానులు మాట్లాడుతూ నాగ నిరంజన్ రెడ్డి మంచి మనసున్న నాయకుడిగా, కష్టాల్లో ఉన్నవారికి భరోసాగా నిలిచే వ్యక్తిగా పేరుగాంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కుమార్, బబ్లు భానుప్రకాష్ రెడ్డి, నాగార్జున రెడ్డి, భాస్కర్, మదన చిన్నపరెడ్డి అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



**కాణిపాకం, జనవరి 19 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం లో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు సోమవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు హైదరాబాద్ నల్లగొండకు చెందిన సి.వాసు అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు

# రైల్వే కోడూరు డివిజన్

## అనంత సముద్రంలో పశువైద్య శిబిరం

పుల్లంపేట, జనవరి 19 ప్రభాతవార్త :



మండల పరిధిలోని అనంతసముద్రం పంచాయతీ పరిధిలోని పుల్లారెడ్డి పల్లి గ్రామంలో సోమవారం పశువైద్యాధికారి సుధీష్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు పశువైద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని పాడి రైతులు అందరూ దూడల పెంపకం విషయంలో వైద్యుల సూచనలు మేరకు తగు సలహాలు పాటించాలి అన్నారు. ఈ సీజన్లో దూడలకు డి వార్మింగ్ ఏలుకు పాముల మందులను తాపించాలన్నారు. అలాగే పశువులకు సూటి పరీక్ష నిర్ధారణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే వత్తలూరు పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాల్లోని పాడి రైతులకు నట్టల నివారణ గురించి పశువైద్యాధికారిని దివ్య వివరించారు. ఈ కార్యక్రమంలోవిఎల్‌వో శ్రీదేవి, వెటర్నరీ అసిస్టెంట్ హరికృష్ణ, సుజాత తనూజ పాడి రైతులు పాల్గొన్నారు

## అర్జీదారులను తిప్పవద్దు : తహసిల్దార్ అమర్నాథ్

రైల్వే కోడూరు, జనవరి 19 ప్రభాతవార్త



రైల్వే కోడూరు మండలంలో తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే అర్జీదారులను తిప్పరాదని రైల్వేకోడూరు తాసిల్దార్ అమర్నాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తున్నామని, అందులో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వేగవంతంగా సంబంధిత అర్జీదారులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. భూ సమస్యలు వచ్చిన మరుక్షణమే ప్రజలకు అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో తొందరగా పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి సోమవారం మండలంలోని భూ సమస్యలు కలిగిన ప్రజలు తప్పక గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆర్ఐలక్ష్మీదేవి, వీఆర్వోలుపెంచలయ్య, యోహాను, రఘుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఉంది..అధికారులు సెలవు పెట్టొద్దు

– కడ పి.డి.వికాస్ మర్మత్



**కుప్పం, జనవరి 19 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబు నాయుడు ఈనెలాఖరున కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ శాఖల అధికారులు ఎవరూ సెలవులుపెట్టరాదని కడ ప్రాజెక్ట్‌డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. సోమవారం స్థానిక మండలకార్యాలయంలో ఆయన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రజలనుంచి నేరుగావినతులు సీ స్వీకరించి ఆయా శాఖల అధికారులకు పరిష్కార ఒకై ఆదేశించారు. అనంతరం పి.డి. మాట్లాడుతూఇప్పటివరకు ప్రజలనుంచివచ్చిన అర్జీలు ఎన్ని, ఏమేర పరిష్కరించా రనేవిషయంగా స్పష్టమైన నివేదికలు ఉండాలని ఆదేశించారు. ఇంకా ఏదేని సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటే వాటి స్థితిగతులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహిస్తారని అందులో అధికారులు సరిగ్గా జవాబు ఇవ్వకుంటే తాను ఏమీ చేయలేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు,తహశీల్దార్ శివయ్య, డిఇ పురుషోత్తం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు

కుప్పం, జనవరి 19 ప్రభాతవార్త



మున్సిపల్ పరిధి సామగుట్టపల్లి హైస్కూల్‌లో సోమవారంప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు. హెచ్ఎం మంజునాథ్, తెలుగు ఉపాధ్యాయులు గాలి సురేష్ మాట్లాడుతూ యోగి వేమన జీవితం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు వేమన శతక పద్యాల పోటీలు నిర్వహించి విజేతలకు వేమన శతకం పుస్తకాలు, బోధనోపకరణాలు అందించారు. అనంతరం మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో దీనదయాళ్, గిరిజకుమారి,సాయిగిరీష్,విజయనిర్మల,హిమజకుమారి,రోజారమణి,గాయత్రిదేవి,శాంత,కిరణ్‌పాల్గొన్నారు

## శంకరరాయలపేటలో ఉచిత పశువైద్య శిబిరం



**పెద్దపంజాణి, జనవరి 19 ప్రభాతవార్త** మండలంలో శంకరరాయలపేటలోని పశువైద్య కేం ద్రంలో సోమవారం పశువైద్యాధికారి డా॥ సరిత అధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. సుమారు డెబ్భై ఆవులు, ముప్పైదూడలు రాగా వాటికి బూటాక్స్ స్ప్రేచేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్‌శంకరప్ప,రామకృష్ణ, పతి, మధు, సుబ్రమణ్యం, రైతులు పాల్గొన్నారు.

## చిన్నతనం నుంచి దైవచింతన అవసరం : ఎస్కేఆర్

చౌడేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త



విద్యార్థి దశ నుంచి పిల్లలు దైవ చింతన కల్గివుండాలని పురాతన దేవాలయాల పునర్నిర్మాణదాత, మాజీ బోయకొండ ఛైర్మన్ ఎస్.కె.వెంకట్రమణారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. దైవత్వంపై మక్కువ పెరిగితే యువత పెడదారిన పడకుండా సక్రమైన మార్గంలో నడుస్తారన్నారు. అనంతరం నిర్మాణంలో వున్న సరస్వతీదేవీ ఆలయానికి అమ్మవారి విగ్రహం అందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, బల్లాపురం నరేష్, ప్రిన్సిపాల్ జయప్రకాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పశుయాజమాన్య పద్ధతులతో ఆర్థిక ఎదుగుదల

**చౌడేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త** సరైన పశుయా జమాన్య పద్ధతులు పాటించి రైతులు ఆర్థికంగా



ఎదగాలని మండల పశువైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్నకొండామర్రి, ఎ.కొత్తకోట పంచాయతీ అగ్రహారంలలో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసారు. ఈనెల 19నుంచి 31వరకు పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం 85శాతం రాయితీతో ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రలకు భీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. రైతులు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. శిబిరాల్లో 282పశువులకు భూటాక్స్ స్ప్రే చేసారు. 400జీవాలకు నట్టల నివారణా మందునుతాపించారు.గోవర్ధన్, హరితకుమారి, మౌనిక, రెడ్డిప్రసాద్, హరీష్, పాడి రైతులు పాల్గొన్నారు.

## కాగతి పాఠశాలలో క్షుద్రపూజల కలకలం

చౌడేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త



పంచాయతీ కేంద్రం కాగతి ప్రాథమిక పాఠశాల వద్ద క్షుద్ర పూజలు గ్రామంలో కలకలం రేపాయి. గ్రామం నడిబొడ్డున ప్రాథమిక పాఠశాల వుంది. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల గది ముందు ముగ్గులు వేసి, కోడివ్యర్థాలు, నిమ్మకాయ, పూలతో పూజలు చేసారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేసారు. గతంలోనూ పాఠశాల చుట్టుపక్కల పలు అసాంఘీక కార్యక్రమాలు చేశారని గ్రామస్తులు తెలిపారు. వంటగతి పక్కనే క్షుద్ర పూజలు చేయడం పట్ల సర్వత్రా భయాందోళన వ్యక్తం అవుతోంది. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పూర్వ వైభవం తేవాలి

చౌడేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త



పట్టణం నడిబొడ్డున గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి పూర్వ వైభవం తేవాలని బిజెపి నాయకుడు గందోడి ప్రవీణ్ అన్నారు. ఈమేరకు సోమవారం ఆలయం వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టారు. శతాబ్దాల నాటి ఆలయం మరుగున పడిందనీ, హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా దాతలు ముందుకు వచ్చి పురాతన ఆలయాన్ని పునరుద్దరించాలన్నారు. ప్రాచీన చిత్రకళలు, పురాతన ధ్వజస్తంభం, స్తంభంపై ఆంజనేయస్వామి వంటి విగ్రహాలున్నాయనీ, ఆలయానికి పూర్వ వైభవం తెచ్చే దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. పారిశుద్ధ్య కార్యక్రమంలో శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## యోగివేమన గొప్ప సంఘసంస్కర్త ..



**చిట్వేలి, జనవరి 19 ప్రభాతవార్త:** "విశ్వదాభి రామ వినురవేమ" అంటూ అందరికీ అర్థమయ్యేలా సరళ రీతిలో నవ సమాజ మార్పునకు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త యోగివేమన అని ఉప సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, భాజపా నాయకులు ఆకేపాటి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం బ్రాహ్మణ వీధి వేమన సంఘ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ ప్రాంగణంలోని వేమన విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేమన రచించిన పద్యాలు సమాజంలో భేద భావాలను కులమత వ్యత్యాసాలను తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషించాయన్నారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను రూపుమాపేందుకు, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు వేమన పద్యాలు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. వేమన శతకం నేటి తరానికి స్ఫూర్తిదాయకం, అనుసరణీయం అని పలువురు వక్తలు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు దొండ్లవాగు శ్రీనివాసులు, తోట వెంకటేష్, పి.నరసింహులు మరియు కే.యస్ అగ్రహారం, పాత చిట్వేలి గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## జూదరులు అరెస్టు

చిట్వేలి, జనవరి 19, ప్రభాతవార్త:



స్థానిక మండల పరిధిలోని తిమ్మాయిపాళెం పంచాయతీ గట్టుమీద పల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జూదం ఆడుతున్న పదిమంది వ్యక్తులను అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు. తమకు అందిన సమాచారంతో తమ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, కానిస్టేబుల్ రమేష్, ఏ వి రమణయ్య, సుధాకర్ రాజు, చంద్ర శేఖర్ నాయుడు దాడి చేసి పది మంది వ్యక్తులను,వారి వద్ద నుంచి రూ.12,200/ నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. మండలంలో కోడిపందాలు గాని, జూదం గాని లేదా ఏ ఇతర అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించిన వాటిని ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వినోద్ కుమార్ హెచ్చరించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## దొంగ నోట్లు బాబోయ్...బ్యాంకర్ల బెంబేలు...!

–రూ. 500ల దొంగనోట్ల చలామణి



**చౌడేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త** మండలంలో పెద్ద దొంగనోట్ల చలామణి జోరుగా సాగుతోంది. ఇటీవల కాలంలో రూ. 500ల నోట్లను బ్యాంకర్లు గుర్తించడంతో ఇటు బ్యాంకు, అటు సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకుల్లో రుణాలు చెల్లించేందుకు బ్యాంకులకు వస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల పట్టణంలోని రెండు బ్యాంకుల్లో రూ. 500ల దొంగ నోట్లను దాదాపు 10వరకు గుర్తించారు. దీంతో మహిళలు ఎక్కడి నుంచి వచ్చాయో తెలియక అయోమయంలో పడుతున్నారు. బ్యాంకుల్లో దొంగనోట్లను గుర్తించే యంత్రాలుంటాయనీ, ఇక బయట ఎంతవరకు చలామణీ అవుతున్నాయో అని భయాందోళనలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దొంగనోట్ల చలామణీ దారుల భరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా యోగివేమారెడ్డి జయంతి



**పలమనేరు, జనవరి 19, ప్రభాతవార్త:** పలమనేరులో రెడ్డి అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో యోగి వేమారెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మార్కెట్ కమిటీ వద్ద, దండపల్లె రోడ్డులోనూ, యోగి వేమారెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు యోగి వేమారెడ్డి జీవిత విశేషాలను తెలియజేశారు. వానకు తడవనివారు వేమనపద్యం రానివారు ఉండరని వివరిస్తూ కొన్ని వేమన పద్యాలు వినిపించి ఆకట్టుకున్నారు. రెడ్డి అంటే చేయి చాచిన వారికి ఉన్నంతలో పెట్టే వారేకాని కాదనే వారు ఉండరని దాతృత్వ గుణం వివరించారు. మన రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేసిన నీలం సంజీవరెడ్డి, మర్రిచెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సేవలు కొనియాడారు. యోగివేమన అగుడుజాడల్లో నడస్తూ ఆయన ఆశయాలు కొనగించాలన్నారు. రెడ్డిసంఘం ద్వారా పేద ప్రజలకు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేసి అదుకున్న సంఘం ప్రముఖులను దుశ్శాలువలతో సత్కరించారు. సంఘం నాయకులు చెంగారెడ్డి, అమరనాథరెడ్డి, శ్రీరాములురెడ్డి, రవిచంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, మురళీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కమ్మోళ్లపల్లిలో ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరం

రొంపిచెర్ల, జనవరి 19 ప్రభాతవార్త:



మండలంలోని బండకింద పల్లి గ్రామపంచాయతీ, కమ్మోళ్లపల్లిలో ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని పశువైద్యాధికారి డాక్టర్ ఉష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా 98 పశువులకు పిడుదుల, నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే 21 ఆవులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ రైతులకు అధిక పాల దిగుబడి సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఏడాదికి ఒక దూడ వచ్చేలా పశువుల సంరక్షణ పద్ధతులు, పెయ్యదూడల ఉత్పత్తి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తేజక్రిష్ణ, మోహిత్, నవ్యశ్రీ, హేమేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో వేమన జీవితంపై చర్చ గోష్టి

రొంపిచెర్ల, జనవరి 19 ప్రభాతవార్త:

రొంపిచర్ల మండల బాలికల ఉన్నత పాఠశాలలో వేమన జయంతిని పురస్కరించుకొని బర్డ్, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో వేమన జీవితం పై చర్చ గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావేత్త డాక్టర్ టి.రఘునాథ్ మాట్లాడుతూ వేమన చరిత్ర సీపీ బ్రౌన్ అనే ఆంగ్ల పరిశోదకుడి ద్వారా వెలుగులోకి రావడం జరిగిందన్నారు. మన తెలుగు సాహితీ వేత్తలు కూడా మరింత ప్రచారాలు చేశారని తెలిపారు. పద్యాలు, విశ్లేషణ ద్వారా విద్యార్థులకు సామజిక అంశాలు, భవిష్యత్ బాగుకోసం ఎలా ఉపయోగకరంగా ఉంటాయో రాగ యుక్తంగా పాడి వివరించారు. అనంతరం వి.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యోగి వేమన రాయలసీమ ప్రాంతంలో జన్మించిన సంఘ సంస్కరణ కోసం వేల సంఖ్యలో పద్యాలు ద్వారా హిత బోధ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరశేఖర్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పలు హోటల్లు డాబాలలో తనిఖీలు

పుంగనూరు జనవరి 19 ప్రభాతవార్త

చికెన్ ఆర్డర్ చేసిన కస్టమర్‌కు గోమాంసం వడ్డించారనే ఆరోపణలు రావడంతో మదనపల్లె రోడ్డు లోని పలు డాబాలు హోటల్లో సోమవారం ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ ఘటనపై చిత్తూరు జిల్లా ఫుడ్ కంట్రోలర్ ఆదేశాల మేరకు ఫుడ్ ఇన్స్పెక్టర్ గురు లక్ష్మీ ద్రేవి సోమవారం పట్టణంలో పలు డాబాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణ పరిధిలోని హోటళ్ళు, డాబాలు, ఫుడ్ సెంటర్లను ఆమె పరిశీలించి మాంసాహార పదార్థాల నిల్వలు, వంటశాల శుభ్రత, లైసెన్సులు, నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న ఆహార పదార్థాలపై వివరాలు నమోదు చేసి, నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ గురు లక్ష్మీ ద్రేవి తెలిపారు. కాగా ఇటీవల చికెన్ ఆర్డర్ చేసిన కస్టమర్కు గోమాంసం వడ్డించారని ఆరోపణ ఎదుర్కొంటున్న తరుణంలో ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి దీంతోపాటు అధికారులు ఈ విషయంలో దర్యాప్తు చేపట్టేందుకు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాంప్లెక్స్ పనులు వేగవంతం చేయాలి

చైర్మన్ అలీమ్ బాషా



**పుంగనూరు రూరల్ జనవరి 19 ప్రభాతవార్త** పట్టణంలోని సుబేదారు వీధిలో ఉన్న చౌక్ మసీదు కాంప్లెక్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ ఎస్. అలీమ్ బాషా సోమవారం సూచించారు. రాజంపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి సహకారంతో ఎంపీ ల్యాండ్స్ నిధుల నుంచి దాదాపు రూ.20 లక్షల వ్యయంతో ఈ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ పనులను శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ బాషా, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మన్ అమ్ము కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అంజుమన్ ప్రెసిడెంట్ ఎంఎస్ సలీమ్ మరియు మసీదు పెద్దల అభ్యర్థన మేరకు ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కాంప్లెక్స్ పూర్తయితే మసీదు పరిసర ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫక్రుద్దీన్ షరీఫ్, కౌన్సిలర్ కిజార్ ఖాన్, మున్సిపల్ డీఈ మహేష్, ఏఈ రూపేష్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయ కులు రాజేష్, ఆయాజ్, యూనస్, ఆసిఫ్, అజీజ్‌తో పాటు చౌక్ మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మీ పంట నమోదు.. మీ చేతుల్లోనే!

పాలసముద్రం, జనవరి 19 ప్రభాతవార్త



మండలంలోని రైతులు రబీ సీజన్ 2025 26 సంబంధించి రైతులు పండించే పంటలను ఈ క్రాప్ ద్వారా ఎలా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అవగాహన సదస్సు నిర్వహించింది ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా ఏరువాక కేంద్ర ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో రైతులు పండించిన పంటను ఫార్మర్ అప్ ద్వారా నమోదు చేసుకోవాలని రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు అధికారులు పాల్గొన్నారు

## పూలరైతులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం

**పెద్దపంజాణి, జనవరి 19 ప్రభాతవార్త** పూలసాగు చేపట్టిన రైతులు ధరలు లేకపోవడంతో నష్టపోయారని దీంతో ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారా బంతి, చామంతి, రోజాపూల సాగుచేపట్టిన రైతులకు ఆర్థికంగా ప్రోత్సాహక ంగా అందిస్తోందని ఉద్యానవన అధికారి వరప్రసాద్ తెలిపారు. ఎకరాకు ఎనిమిది వేల వంతున పంట ప్రోత్సాహకరం అందిస్తోందన్నారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలనికోరారు.

## విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు: కమిషనర్ మౌర్య.

తిరుపతి,జనవరి 19ప్రభాతవార్త:

నగరంలోని కర్ణాల వీధిలో నగర పాలకపాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కార్పొరేటర్ నరసింహ ఆచారి, అధికారులతో కలసి కర్ణాలవీధి లోని మునిసిపల్ స్కూల్ ను కమిషనర్ పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్కూల్ లోని తరగతి గదుల్లో టైల్స్ తో ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

## తొట్టంబేడులో స్విమ్స్‌చే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

తొట్టంబేడు,జనవరి 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లో సోమవారం స్విమ్స్ సారథ్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ వైద్యపరీక్షలు నిర్వహించారు. తొట్టంబేడు మండల సచివాలయంలో, ఏర్పేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆర్యోగకేంద్రంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రినింగ్ పరీక్షలు నిర్వహించారు. రెండు ప్రాంతాల్లో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు ముందుస్తు నివారణకు సంబందించి అవగాహన కల్పించారు. బిపి.షుగర్ పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు,పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రోమ్ము క్యాన్సర్ నిర్ధారణ కోసం పాస్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు,పురుషులు విశేషంగా వైద్యపరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాలతో కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టిమిడి ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత పర్యవేక్షణలో వైద్యపరీక్షలు జరిపారు.మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ లావణ్య, డాక్టర్ సాయిపూజ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి,డాక్టర్ హరిత, సర్పంచ్ కె.సుబ్రమణ్యం, సి ఒగిల్ విండో చైర్మెన్ భాస్కర్,స్థానిక నాయకులు సి.సుబ్రమణ్యం, పిహెచ్‌ఎన్ ఎన్.సంపూర్ణ,సూపర్‌వైజర్లు ధనమ్మ,నాగేంద్రబాబు, గౌరమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు ఏఎన్‌ఎంలు టి.సంధ్యారాణి,వరలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బండారుపల్లిలో ఉచిత పశువైద్యశిబిరం

ఏర్పేడు,జనవరి 19 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం బండారు పల్లి గ్రామంలో సోమ వారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో పాడి రైతులు అత్యధికంగా ఉన్నారు. నేడు మారుతున్న వాతావరణం దృష్ట్యా పశువులకు రక రకాల వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందువల్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రెడ్డి వారి గురువారెడ్డి అభ్యర్థన మేరకు పశుసంవర్థకశాఖ ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వ ందలాది పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించిన ఉచితంగా మందులు పంపిణి చేసారు.ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజానాయుడు, వెటర్నరీ డాక్టర్ మోహన్, మనోహర్‌నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సుబ్రమణ్యం యాదవ్, నాదమునిశెట్టి, మునికృష్ణారెడ్డి, గురువారెడ్డి, సుధాకర్,హరి,భాస్కర్ మీనాకుమార్‌లు పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికులతో కలసి కాంగ్రెస్ నిరసన

శ్రీకాళహస్తిరూరల్,జనవరి 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం వేడాం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీలతో కలసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయరాదని నిరసన తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయరాదని డిమాండ్ చేస్తూ పంటపొలాల్లో ఆందోళనకు దిగారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలగురవం బాబు ముఖ్యఅతిధిగా హాజరు కాగా శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయ కర్త దామోదర్‌రెడ్డి ఆందోళన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నీరు గార్చేందుకు జి.రామ్‌జి పథకాన్ని కేంద్రం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకం మార్పు వల్ల ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివరించారు.భవిష్యత్తులో ఈ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే దురుద్దేశంతో కేంద్రం దశల వారిగా పథకం రూపొందించి అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన నియోజకవర్గ నాయకులు రమేష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, రాహుల్ రాయల్, ఆంటోని, నవీన్, నాగరాజు,మహేష్,అరుణ్, అల్లావుద్దిన్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**పుత్తూరు రూరల్, జనవరి 19 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని పుత్తూరు ఎస్ఐ అశోక్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పుత్తూరు రూరల్, మండలం మజ్జిగ గుంట ఫారెస్టు చెక్‌పో స్టు వద్ద పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారితో పాటు హెల్మెట్ లేకుండా, యూనిఫాం ధరించకుండా, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వాహన దారులను గుర్తించి కేసులునమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణా పాయం ఏర్పడుతుందనిఎస్ఐ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో వైద్య సహాయం అందించాలి

తిరుపతి రవాణ, జనవరి 19 ప్రభాత వార్త



జాతీయ రహదారి భద్రత మాసోత్స వాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు జిల్లా రహదారి భద్రతా వైద్యురాలు పూజా వాణి ఉపాధ్యాయ, మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ రుయా వైద్యశాల అత్యవసర వైద్యుడు డాక్టర్ గోపీనాథ్ , రష్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ రమణ గుడ్ సమరిటన్ చట్టాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు పూజావాణి ఉపాధ్యాయ మాట్లాడుతూ గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదం జరిగిన మొట్టమొదటి గంటలో ప్రమాదంలో గాయపడ్డ వారికి సరైన చికిత్స అందించిన ఎడల వారి ప్రాణం కాపాడేటకు అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమాన్ని రుయా, రష్ ఆసుపత్రి నందు నిర్వహించారు.

## వైసీపీ నేతలను అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**కేవీబీ పురం, జనవరి 19 ప్రభాతవార్త:** వైసీపీ పార్టీ నేతలను అక్రమ అరెస్టును ఖండిస్తూ విడుదలైన నేతలను సోమవారం సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ నేతలతో కలసి పరామర్శించారు. అనంతరం కేవీబీ పురం మండల కేంద్రంలోని స్థానిక సర్పంచ్ గిరిబాబుని వారు పరామర్శించారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడుతూ వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వైసీపీ పార్టీ కార్యకర్తలపైన దాడులు చేస్తున్నారని, ఇది మంచిది కాదని న్యాయబద్ధంగా లేని కేసులు పెట్టి కార్యకర్తలను ఇరికించడం మంచి ది కాదని వారు వాపోయారు. పోలీసులు సైతం టీడీపీ పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఆయన ఆవేద న వ్యక్తపరచారు. కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి, నందకుమార్, జిల్లా మహి ళా అధ్యక్షురాలు మాధవిరెడ్డి, వైస్ ఎంపీపీ దేరాల శ్రీనివాసయాదవ్, అడ్వకేట్ ప్రసాద్‌రెడ్డి, వైసీసీల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**కేవీబీ పురం, జనవరి 19 ప్రభాతవార్త:** మండలం లోని అంజూరు గ్రామంలోని విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు రెండు పూరిళ్లు దగ్ధమైన సంఘటన విదితమే. ఆ కుటుంబ యజమానులు కాటయ్య, మౌనికలకు చెందిన రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఇళ్లలోని పసువులు, నిత్యావసర వస్తువులు, బీరువాలు



తదితర వంట పాత్రలు, 90 వేలు నగదు, బంగారు నగలు, ఫర్నిచర్ కాలి బూడిదైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, తహసీల్దార్ తనుజ, ఎంపీడీవో మాలతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీఆర్‌వోలతో కలసి ఆయన కాటయ్య స్వగ్రామానికి వెళ్లారు. ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందజే స్తామని ఆ కుటుంబానికి పీఎంజేఏస్‌వై కింద ప్రభుత్వ పక్కా గృహం ఏర్పాటుకు తమ వంతు చర్యలు చేపట్టాలని తహసీల్దార్, ఎంపీడీవోలకు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు తహసీల్దార్ తనుజ, ఎంపీడీవో మాలతి, టీడీపీ మండల నాయకులు సుదర్శన్‌నాయుడు, వాసు, శ్రీహరి యాదవ్, మాజీ ఎంపీపీ మనీ బాలాజీ, సర్పంచ్ చెంగారెడ్డి, పరంధామరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ ముఖేష్‌రెడ్డి, మండల మహిళా టీడీపీ అధ్యక్షురాలు పావని తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ కాలనీలో "కోతుల బెడద"

**చంద్రగిరి, జనవరి 19 ప్రభాతవార్త:** చంద్రగిరి నాయిబ్రాహ్మణ కాలనీలో నిత్యం కోతుల బెడదను భరించలేకపోతున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోకి నిత్యం పెద్ద సంఖ్య కోతుల గుంపు వస్తుందనీ, ప్రతి ఇంట్లోకి వెళ్ళి గందరగోళం సృష్టి స్తున్నట్లు వాపోయారు. తినుబండారాలను ఎత్తుకుపోతున్నా యనీ, పిల్లలపై దాడులు చేస్తాయనే భయం తమను వెంటాడుతున్నట్లు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి కోతుల రాకను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోండి

**రామచంద్రాపురం, జనవరి 19 ప్రభాతవార్త:** పివి పురం పంచాయతీలో అక్రమంగా నిర్మిస్తున్న లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని బలిజపల్లి చెందిన అయ్యప్ప సోమవారం పిజిఆర్ఎస్ తహశీల్ధార్ మధుసూదన్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడు తూ అనుమతులు లేకుండా వెంచర్లలో అక్రమంగా వేసిన నాటి కనెక్షన్లను తొలగించాలన్నారు. లే అవుట్లు వేసే క్రమంలో సమీపంలో గల ప్రభుత్వ భూములు, వాగులను సైతం ఆక్రమిస్తున్నట్లు వాపోయాడు. ఈ విషయంపై డిప్యూటీ ఎంపిడిఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నత స్థాయి జోక్యం చేసుకుని అక్రమ లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## పశువుల తాగునీటి తొట్టెలను ప్రారంభించిన ఎమ్మెల్యే

కేవీబీ పురం, జనవరి 19 ప్రభాతవార్త:

మండలంలోని అంజూరుపాళెం గ్రామంలో పశువులకు నిర్మిస్తున్న తొట్టెలను సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమానికే కాకుండా పశువులకు సైతం కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు

## ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఆర్‌కె రోజా

నింద్ర,జనవరి 19 ప్రభాతవార్త :



నింద్ర మండలంలోని ఇరుగువాయి యంపి టిసి మంజుల తల్లి మసాలమ్మ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఆర్‌కె రోజా సోమవారం వారి నివాసానికి వెళ్ళి వారి తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ వైయస్‌ఆర్ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చిన వారికి అండగా వుంటానని తెలిపారు.కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,మాజీ యంపిపి దీపా జలంధర్‌రాజు,సర్పంచ్ రాజేష్, వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,కో ఆప్షన్ మెంబరు అనిల్,నాయకులు శివలింగం,సుధాకర్,బాబు యాదవ్, బసవయ్య, చార్లీ, తదితరులు పాల్గోన్నారు.

## చైతన్యకుమార్‌కు డాక్టరేట్ ప్రదానం

తిరుపతి విద్య, జనవరి 19 ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో 14 సంవత్సరాలుగా అధ్యాపకుడిగా పనిచేస్తున్న డి.చైతన్యకుమార్ పీలేరులోని ఎస్ జి .గవర్నమెంట్ కాలేజీలో కంప్యూటర్ సైన్సు డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పనిచేస్తున్న డా.బి .కవిత పర్యవేక్షణలో డిజైన్ అండ్ అసెస్మెంట్ అఫ్ ఎఫెక్టివ్ డేటా మైనింగ్ టెక్నిక్స్ ఫర్ ప్రిడిక్షన్ ఆఫ్ స్ట్రెస్ అమాంగ్ అడోల్సెంట్ స్టూడెంట్స్ అనే అంశం పై పరిశోధన చేయగా రాయలసీమ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా.డి .చైతన్య కుమార్ ని కళాశాల సిబ్బంది అందరూ అభినందించారు.

## జేఈఈ మెయిన్స్ అడ్మిట్ కార్డులు విడుదల

తిరుపతి విద్య,జనవరి 19 ప్రభాత వార్త

ఎన్టీఏ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 24వరకు జరిగే జేఈఈ మెయిన్స్ సెషన్1 పరీక్షలకు సంబంధించి అడ్మిట్ కార్డులు ఆన్లైన్లో విడుదలయ్యాయి. శనివారం సర్వర్ రాకపోవడంతో డౌన్లోడ్ ప్రక్రియకు ఆటంకం కలిగినప్పటికీ ఆదివారం నుంచి సర్వర్ పనిచేయడంతో అడ్మిట్ కార్డులను విద్యార్థులు డౌన్లోడ్ చేసుకుంటున్నారు.జిల్లాలో సుమారు 14వేల మంది ఈ ఏడాది జేఈఈ మెయిన్స్ పరీక్షలకు హాజరుకానున్నారు.

## అవార్డ్ గెలిచిన లాంగిట్యూడ్ 77

తిరుపతి విద్య, జనవరి 19 ప్రభాతవార్త

నాణ్యత కోసం అంతర్జాతీయంగా గుర్తించబడిన లాంగిట్యూడ్ 77 ప్రతిష్టాత్మకమైన ప్రశంశలను అందుకుందని ఆ సంస్థ జిమ్ ముర్రే తెలిపారు. ఈ సందర్బంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ లాంగిట్యూడ్ లండన్ స్పిరిట్స్ పోటీలో బంగారు పతకం, ద స్పిరిట్స్ బిజినెస్, మోండే సెలక్షన్ ద్వారా ద గ్లోబల్ స్పిరిట్స్ మాస్టర్స్, ద ఇంటర్నేషనల్ వైన్ అండ్ స్పిరిట్స్ పోటీలో కాంశ్య పతకం సాధించిందని తెలిపారు. షివాస్, గ్లెన్ లివెట్, యు జేమ్సన్ వంటి దిగ్గజపు ప్రపంచ పేర్ల వెనక ఉన్న మాస్టర్ తయారీదారులచే రూపొందిన లాంగిట్యూడ్ 77, రెండు శతాబ్దాలకు పైగా తయారీ వారసత్వాన్ని తీసుకుందన్నారు.

## పశు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విజయపురం, జనవరి 19 ప్రభాతవార్త:



పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి శివమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కళియంబాకం, మిట్టకండ్రిగ ప్రాంతాల్లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి 166 పశువులకు మందులు పిచికారి చేశారు. నట్ట నివారణకు మందులు తాగించి, 21 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ విద్యా భాస్కర్‌రెడ్డి, పశు వైద్య సిబ్బంది రఘు, ప్రవీణ్, ధనవేలు, మనోజ్, అరుణ్, రైతులు గుణశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశం నాయకునిపై వైకాపా నేత దాడి

శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త



శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం నాయకునిపై శ్రీకాళహస్తి మండలం పెనుబాక గ్రామానికి చెందిన వైకాపా దాడికి పాల్పడింది. సోమవారం జరిగిన ఈ సంఘటనతో దాడిలో గాయపడిన వజ్రం కిషోర్ ఆసుపత్రిలో చేరారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహాక కార్యదర్శి వజ్రం కిషోర్‌పై పెనుబాకకు చెందిన వైకాపా నాయకుడు దాడి చేయటాన్ని ఖండించారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో దాడులు దౌర్జాన్యాలు జరగకుండా చూసేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా రాప్పా రప్పా వివాదంతో వైకాపా మూకలు రెచ్చిపోతూనే ఉన్నాయని దేశం వర్గం నాయకులు వాపోతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వజ్రం కిషోర్‌ను మాజీ వైస్ చైర్మెన్ మిన్నల్‌రవి,డాక్టర్ ఉమేష్‌రావు, యం.సుబ్బయ్య, కోట చంద్రశేఖర్, సంజాకుల మురళికృష్ణ, ప్రభాకర్ తదితరులు పరామర్శించారు.

## రెడ్డిస్ సంక్షేమ సంఘం తరపున యోగివేమన జయంతి

శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త



తెలుగు ప్రజల ఆరాధ్యుడు యోగివేమన అని సోమవారం జరిగిన యోగి వేమన జయంతి వేడుకల్లో రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెంచురెడ్డి అన్నారు. పట్టణంలో యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెంచురెడ్డి మాట్లాడుతూ యోగి వేమన పేరు తెలియని వారుండరన్నారు. చరిత్ర ప్రకారం ఆయన వినుకొండలో రెడ్డి రాజుల వంశంలో జన్మించినట్లు చెబుతున్నారన్నారు. కదిరి మండలం కటారివారి పల్లిలో జీవసమాధి అయినట్లు చరిత్ర చెబుతుందన్నారు. జీవితంపై వైరాగ్యం చెందిన వేమారెడ్డి,వేమనగా మారారన్నారు. సామాజిక వేత్త తత్వవేత్త యోగి వేమన సమాజంలో తన పద్యాల ద్వారా సామాజిక పరిస్థితులపై యుద్ధం ప్రకటించి ప్రజల్లో ప్రజా చైతన్యం తీసుకువచ్చినట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్‌తో పాటు సభ్యులుసునీల్ కుమార్‌రెడ్డి, మునిరెడ్డి, రవికుమార్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కన్నలి ప్రభాకర్‌రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, గోపాల్‌రెడ్డి,రాజారెడ్డి, చంద్రారెడ్డి, ఆర్‌కే ప్రసాద్‌రెడ్డి, గురువారెడ్డి, మహేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు కలర్‌బెల్ట్ పరీక్షలు

శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త



పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలో గల సరస్వతి శిశుమందిర్‌లో సోమవారం కరాటే కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. కేనీ షీటోర్యూ కరాతే దో ఇండియాకి చెందిన ధనూష్ మాస్టర్ సారథ్యంలో విద్యార్థులకు ఓపెన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోలీసులు నిర్వహించారు.ఈ పోటీల్లో 33 మంది విద్యార్థులు వారి ప్రతిభను గుర్తించి కలర్‌బెల్టులను ధనూష్ మాస్టర్ ప్రకటించి అందించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎల్ మంగిరెడ్డి, కమిటి సభ్యులు సురేష్, సతీస్,గౌతమ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐవీఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అయితా!

శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రబాతవార్త



అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభాగం అధికార ప్రతినిధిగా శ్రీకాళహస్తికి చెందిన అయితా మురళి కృష్ణకు అవకాశం లభించింది.ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోన శ్రీనివాసరావు నియామక పత్రాలను అందించారు. మూడేళ్ల పాటు అయితా మురళికృష్ణ ఈ పదవిలో కొనసాగుతారని నియామక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థలో రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడంపై పలువురు అభినందించారు.

## బిజెపిలో చేరిన పేట యువకులు

ఏర్పేడు,జనవరి 19 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలో బిజెపి పార్టీని బలోపేతం చేయటానికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కుమార్ పావులు కదుపుతున్నారు.ఈ నేపధ్యంలో సోమవారం పాపానాయుడుపేటకు చెందిన 35 మంది యువకులు బిజెపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. పేటకు చెందిన పోలేపల్లి శ్రీనివాసులురాజు సారథ్యంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమల శెట్టి సురేష్ పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీనివాసులురాజు ఆయన పిలుపు మేరకు తన మిత్రబృందం 35 మంది పార్టీ కండువాలను కప్పుకున్నారు.ఈ కార్యక్రమాల్లో మండల ఉపాధ్యాక్షుడు ఆకుల విజయరాయల్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటగిరి హరీరాయల్ కార్యవర్గ సభ్యులు కిషోర్‌రాజు, జయప్రకాష్,శరవణ, సుధీర్, యదునందన,భాష సాయి, హనుక్,అజీష్ బాషా, వవెంకటసముని, నాగార్జున, పురుషోత్తం,జగదీష్, విష్ణు, నాగేశ్వరరాలు, రమేష్, కిరణ్, అనిల్, నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## గుడ్ సమరిటాన్ చట్టంపై అవగాహన



పుత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త :

జాతీయ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా సోమవారం ఉదయం పట్టణంలో స్థానిక మోటారు వాహనాల తనిఖీ అధికారి పి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గుడ్ సమరిటాన్ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు సహాయం చేసే వ్యక్తులకు ఎలాంటి పోలీస్, న్యాయ సంబంధిత ఇబ్బందులు లేకుండా రక్షణ కల్పించడమే గుడ్ సమరిటాన్ చట్టం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గోల్డెన్ అవర్ కాన్సెప్ట్ గురించి వివరిస్తూ రోడ్డు ప్రమాదం జరిగిన తొలి గంటలోపు బాధితులను ఆస్పత్రికి చేర్చితే వారి ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా వుంటాయన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని ఆస్పత్రికి సమాచారం ఇవ్వాలని లేదా 108 అంబులెన్స్ సేవలకు ఫోన్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి ప్రభుత్వం నగదు బహుమతులు కూడా అందిస్తుందని, అందువల్ల అందరూ మానవత్వంలో గుడ్ సమరిటాన్‌లుగా మారి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. డిఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల చాలా వరకూ రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిఐ శేఖర్‌రెడ్డి, ద్విచక్ర వాహన డీలర్లు జయచంద్ర, సునీల్‌కుమార్, ఆటో యూనియన్ నాయకుడు ఖాసిమ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## వేమన పద్యాలు సరళం సులభం హేతుబద్ధం

రేణిగుంట జనవరి 19 ప్రభాతవార్త



వేమన పద్యాలు సరళం సులభం హేతుబద్ధంగా అందరికీ అర్థమయ్యేలా ఉంటాయని జన విజ్ఞాన వేదిక ప్రతినిధి ఓ వి రమణ అన్నారు. వేమన జయంతి రేణిగుంట బాలుర, బాలికల ప్లస్ టు ఉన్నత పాఠశాలలో సోమవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఓ వి రమణ మాట్లాడుతూ మూఢవిశ్వాసాలు, కుల వివక్షతపై అద్భుతమైన పద్యాలు రాసిన హేతుబద్ధ కవిగా వేమనను అభివర్ణించారు. బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు మోహన, ఉమామహేశ్వరి, బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శంకరి, ఉపాధ్యాయులు మధు పాల్గొనగా విద్యార్థులు వేమన పద్యాలు పాడి భావాలను వివరించారు.

## బీసీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయండి.



**రేణిగుంట, జనవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయాలని బిసి విద్యార్థి సంఘర్షణ సమితి, యాదవ పోరాట హక్కుల సమితి జాతీయ కార్యదర్శి వెంకటాద్రి యాదవ్ కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో దాదాపు 65 శాతం బీసీ కులాలు ఉన్నాయన్నారు. బీసీల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికి నిధులు మంజూరు చేయలేదని వినతి పత్రంలో పొందుపరిచారు. బీసీలకు తక్షణం కులవృత్తులు చేసుకోవడానికి సబ్సిడీపై రుణాలు మంజూరు చేయాలని కోరారు.

## ఘనంగా యోగి వేమన జయంతి

తిరుచానూరు, జనవరి 19 ప్రభాతవార్త



ప్రజా కవి,సంఘ సంస్కర్త యోగి వేమన జయంతి వేడుకను తిరుచానూరు ఫ్లై ఓవర్ సమీపాన నేతాజీ నగర్ విజయ గణపతి ఆలయం,యోగి వేమన మార్గం కూడలి వద్ద బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు, విజయ గణపతి ఆలయ ధర్మకర్త పుష్పరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానిక నేతాజీ నగర్ ముఖ్య నాయకులు నరసింహ రెడ్డి, మెరిటస్ కాలేజీ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యోగి వేమన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుష్ప రెడ్డి మాట్లాడుతూ యోగి వేమన నైతిక విలువలు,విజ్ఞానం,సమాజ హిత సందేశాలు అందించారన్నారు. నేటి యువత ఆయన స్పూర్తితో , ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని తెలిపారు.

## వేమన ఆశయాలు నేటికీ మార్గదర్శకం

– ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు

తిరుపతి హెల్త్, జనవరి 19, ప్రభాతవార్త



ప్రజాకవి, తత్వవేత్త, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 19న ఘనంగా నిర్వహించుకుంటామని అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు తెలిపారు. యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగి వేమన తన పద్యాల ద్వారా కుల, మత, ఆర్థిక భేదాలను తీవ్రంగా ఖండిస్తూ సమానత్వం, మానవత్వం, సత్యం, నైతిక విలువలను ప్రజల్లో నాటేందుకు కృషి చేసిన గొప్ప తత్వవేత్త అని తెలిపారు. ఈ సందర్భంగా ఫారెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ మానవుడు నిజాయితీగా, నైతికంగా జీవించాలనే సందేశాన్ని వేమన తన జీవితాంతం ప్రజలకు అందించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఉమాదేవి, ఆఫీస్ సూపరిటెండెంట్ రేణుక, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏటుకూరు గిరిబాబు, తిరుపతి జిల్లా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కెసి సుబ్రహ్మణ్యం, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఎస్వీ వైద్య కళాశాల పిఆర్‌ఓ వీర కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు, గొర్రెలకు తప్పని సరిగా బీమా చేయించాలి

సత్యవేడు, జనవరి 19 ప్రభాతవార్త:



పశువులకు, గొర్రెలకు తప్పని సరిగా బీమా చేయించాలని సత్యవేడు టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ రెడ్డి కోరారు. సోమవారం సత్యవేడు పట్టణం దళవాయి అగ్రహారంలో పశు సంవర్ధకశాఖ ఏడీ అప్సర్ సయ్యద్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పశువులు కాని, గొర్రెలు కాని అనారోగ్యంతో మృతి చెందితే సంబంధిత రైతులకు బీమా సొమ్ము అందుతుందన్నారు. అలాగే ఉచితంగా పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. గొర్రెలకు నట్టల నివారణ మందు తాగించారు. కార్యక్రమంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ షణ్ముగం, సీనియర్ నాయకులు బ్యూటీ చంద్రయ్య, జక్కల శివానందం, ప్రదీప్ రాయల్, శోభా, గణేష్ రాయల్, మాజీ ఎంపీటీసీ మునిరత్నం, సురేష్, కార్తీక్, సెల్వి, ఐటీడీపీ బాల, పశువుల రైతులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఇళ్ళకు రక్షణ కల్పించండి : సీపీఎం డిమాండ్

సత్యవేడు, జనవరి 19 ప్రభాతవార్త:



సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలోని గిరిజనుల ఇళ్ళకు రక్షణ కల్పించాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం మండల కార్యదర్శి మెలుగు రమేష్ గిరిజనుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాట్లాడుతూ మదనంబేడు గ్రామంలో గిరిజనులు నివాసం ఉంటున్న ఇళ్ళను కూల్చివేసి వారిపై దాడికి పాల్పడటానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటిచర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు నిరుపేద గిరిజనులకు ఇళ్ళ పట్టాలు ఇప్పించి వారికి రక్షణ కల్పించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ రాజశేఖర్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మునస్వామి, తిరుమలరెడ్డి, మదనంబేడు గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా

సత్యవేడు, జనవరి 19 ప్రభాతవార్త:

వ్యవసాయ రంగానికి నేటి నుంచి 9 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉంటుందని తిరుపతి జిల్లా సత్యవేడు విద్యుత్‌శాఖ ఏఈ వాసుదేవయ్య పేర్కొన్నారు. ఇప్పటి వరకు వ్యవసాయానికి 7 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉందన్నారు. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి 9 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ఏ షిఫ్టులో ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, బీ షిఫ్టులో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరంతరాయంగా వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఆయన వివరించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# తెలుగువారికి వేమన పద్యాలు సుపరిచితం

## - కలెక్టర్ సుమిత్‌కుమార్



యోగి వేమన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్

చిత్తూరుహెల్త్, జనవరి 19 ప్రభాతవార్త: తెలుగు ప్రజలకు వేమన పద్యాలు సుపరిచితమని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ 374 యోగి వేమన జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పామరులకు సైతం అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పిన ప్రజాకవి వేమన అన్నారు. ఆటవెలదిలో సరళమైన రీతిలో హృదయాలకు హత్తుకునే విధంగా పద్య రచన చేశారన్నారు. వేమన సమాజ చైతన్యానికి అవసరమైన సలహాలు, సూచనలు, విలువలతో కూడిన రచనలు చేసే వారన్నారు. ప్రతి పద్యానికి విశ్వదాభిరామ వినురవేమ అనే మకుటం చేర్చేవారన్నారు. ఐక్యరాజ్యసమితి యునెస్కో విభాగం ప్రపంచ భాషా కవుల్లో ఒకరిగా వేమనను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, 4 టూరిజం ప్రతినిధి గౌరి, జిల్లా రచయితల సంఘ అధ్యక్షులు హరికృష్ణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం

పుత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని అమెరికాలో ఘనంగా నిర్వహించారు. అమెరికా కాలమానం ప్రకారం ఈ నెల 18వ తేదీన టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లోని ఇర్వింగ్ మునిసిపల్ కౌన్సిల్ ప్రాంతంలో మైత్రిస్ ఇండియన్ హోటల్‌లో ఎన్నారై టిడిపి విభాగం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ యూనిట్ ఇన్‌ఛార్జ్ రావిళ్ల మాధవనాయుడు మాట్లాడుతూ తెలుగు ఆతి పౌరుషాన్ని ఎన్టీఆర్ దశ, దిశలా చాటి చెప్పారన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, పేదలకు రెండు రూపాయలకే కేజీ బియ్యం వంటి సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకుని ప్రజా పాలన సాగించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, చిరంజీవి, రమేష్ ఎన్నారై టిడిపి ఫోరమ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమంతువాహనంపై వీరరాఘవులస్వామి సాక్షాత్కారం



నారాయణవనం, జనవరి 19 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని పట్టుశాలీవీధిలో వెలసిన వేదవల్లి కనకవల్లి సమేత వీరరాఘవులుస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు సోమవారం ఉదయం స్వామి, అమ్మవార్లను హనుమంతు వాహనంపై ట్రాక్టర్‌లో ఊరేగారు. స్వామి, అమ్మవార్లను హనుమంతువాహనంపై ఊరేగించారు. స్వామి, అమ్మవార్లను పుష్పాలతో అలంకరించిన తర్వాత భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం సుమారు 1000మంది భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం చక్రస్నానం నిర్వహించారు.

## సర్కారు బడులను అభివృద్ధి చేయడమే ధ్యేయం : ఎమ్మెల్యే



నారాయణవనం, జనవరి 19 ప్రభాతవార్త : సర్కారు బడులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తానని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాల, నారాయణవనం 1,2 వార్డులోని తమిళ పాఠశాలలో రెండు చోట్ల జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్‌కుమార్ సహకారంతో మంజూరు చేసిన మినీ ఆడిటోరియం ఫ్లోరింగ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్పీటీసీ ప్రత్యేక చొరవతో నిర్మించిన మినీ ఆడిటోరియంతో పాటు ఫ్లోరింగ్ పనులతో భవిష్యత్తులకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది వుండదన్నారు. అనంతరం స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను పోస్టర్లను ఆవిష్కరించారు.

అగ్నిప్రమాద బాధితులను తప్పక ఆదుకుంటాం :

సత్యవేడు నియోజకవర్గం కెవిబిపురం మండలంలోని అంజూరుపాలెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన కాటయ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. ముందుగా 13వేలు నగదు, 25 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, మాజీ నెడ్‌క్యాప్ ఛైర్మన్ ఆర్‌డి ఏకాంబరం, మాజీ ఎంపిపిలు పి గోవిందస్వామి, మాజీ వైస్ ఎంపిపి టి సుబ్రమణ్యం, ఎంఇఒలు కోదండనాయుడు, జనార్ధన్‌రాజు, ఎంపిఒ సుఖన్య, ఎంపిఎం ధనంజయనాయుడు, సర్పంచులు రమేష్‌బాబు, కెజి శారదమ్మగణేషన్ కుమారుడు లక్ష్మణన్, మాజీ వైస్ సర్పంచ్ కెఎస్ రవి, పట్టణ టిడిపి అధ్యక్షులు అచ్చుకట్ల హరి, నాగరాజు, మునిబాబు, మునెయ్య, మాణిక్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి : కమిషనర్



తిరుపతి,జనవరి 19ప్రభాతవార్త: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు వచ్చాయి. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను కమిషనర్ ఎన్.మౌర్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 11 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, , కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్రలు కమిషనర్‌ను కోరారు. భవానీ నగర్ నందు ఆక్రమణ నిర్మాణం తొలగించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, మంగళం గరుడద్రి నగర్, రేణిగుంట శ్రీనివాసపురం లో సిసి రోడ్లు, డ్రైనేజి కాలువలు నిర్మించాలని, 50 వార్డులోని డి మార్ట్ వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, ఏపీ హౌసింగ్ కాలనీలో వర్కర్స్ మరోచోటకు మార్చారు పరిశీలించాలని, శాంతి నగర్ లో అక్రమ నిర్మాణాలు అరికట్టాలని, పద్మావతి పారకులో ఆట వస్తువులు బాగు చేయాలని, జీవకోన అంబేద్కర్ విగ్రహం వద్ద చిరు వ్యాపారులు రోడ్డు ను ఆక్రమించారు తొలగించాలని, అంకురా హాస్పిటల్ సమీపంలో చెత్త కుప్పలు, రోడ్లు శుభ్రం చేయాలని, కాటన్ మిల్ వద్ద రోడ్డు బాగు చేయాలని, శ్రీదేవి కాంప్లెక్స్ పక్కన, టిటిడి పరిపాలన భవనం పక్కన వేసిన రోడ్లలో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు తగు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## కాణిపాకం ఆలయానికి కూరగాయల విరాళం



కాణిపాకం, జనవరి 19 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానంకు భక్తులు మూడు టన్నుల కూరగాయలను సోమవారం విరాళంగా అందజేశారు. ఈమేరకు పలమనేరు వేమనరెడ్డి చారిటబుల్ ట్రస్ట్, అన్నమయ్య జిల్లా కొత్తూరు సుధాకర్‌రెడ్డి వారు దేవస్థానంలో అమలు జరుగుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి మూడు టన్నుల వివిధ రకాల కూరగాయలను విరాళంగా అందజేశారు. వాటిని దాతలు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అన్నదానం ఏఈఓ హరిమాధవరెడ్డిలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సూపరెండెంట్ బాల రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 25న కాణిపాకంలో రథ సప్తమి వేడుకలు

కాణిపాకం, జనవరి 19 ప్రభాతవార్త: ఈనెల 25న కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ పెంచల కిషోర్ తెలిపారు. ఈసందర్భంగా దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో శ్రీసూర్యనారాయణస్వామి వారికి విశేష పూజాధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రధాన ఆలయంలోని కళ్యాణవేదిక వద్ద సూర్యనమస్కారం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

### 24న ధర్మకర్తల మండలి సమావేశం

ఈనెల 24న కాణిపాకం దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం జరుగుతుందని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. 24న ఉదయం 10.30 గంటలకు స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో ధర మకర్తల మండలి ఛైర్మన్ మణినాయుడు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని తెలిపారు.

## "విలీనంతో" విద్యార్థుల తల్లిదండ్రుల "ఆందోళన"



చంద్రగిరి, జనవరి 19 ప్రభాతవార్త: పనపాకం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆదర్శ పాఠశాలగా ఎంపిక చేసి అరిగెలవారిపల్లిలోని ప్రాథమిక పాఠశాలను పనపాకంలో విలీనం చేయడం పట్ల సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. పనపాకంలోని ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వం ఆదర్శ పాఠశాలగా ఎంపిక చేశారు. ఈ నేపధ్యంలో అరిగెలవారిపల్లిలోని 3, 4, 5 తరగతులను పనపాకం ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారు. పాఠశాల గ్రామానికి దూరంగా వుండటం, రవాణా, వసతులు, భద్రత దృష్ట్యా తమ పిల్లలను పనపాకం పంపలేమని తల్లిదండ్రులు పట్టుబట్టారు. రాజకీయ కుట్రలతోనే తమ పిల్లలను పనపాకం పాఠశాలలో మ్యాపింగ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో 1 నుండి 5 వరకు తరగతులు నిర్వహించాలని లేని పక్షంలో బి.సి.సంఘాలతో కలసి ఎంఈఓకు వెళతామని హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారంపై దృష్టి

### -డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండికి 49 వినతులు



తిరుపతి, జనవరి 19 ప్రభాతవార్త: వినియోగదారుల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టిపెట్టాలని ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు. సోమవారం "డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి" కార్యక్రమంజరిగింది. దీనికి 49 వినతులు అందాయి. జిల్లాల వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వినియోగదారులు విద్యుత్ శాఖ 1912, 1800 425 155333కు కాల్ చేయడం , వాట్సాప్ నంబర్ 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సిఎండి తెలిపారు.

## సంఘాల లెక్కలు సభ్యుల చేతుల్లోనే ఉండాలి

### -ఇ-నారిసిఆర్‌పిలతో సంఘాల్లో పారదర్శకత -డిపిఎం ఐబి వెంకటేష్



తిరుపతిరూరల్, జనవరి19 ప్రభాతవార్త: ప్రతి సంఘం సభ్యురాలి నెలవారీ లెక్కలు 'మన డబ్బులు-మన లెక్కలు' మొబైల్ యాప్‌లో సభ్యులే చూసుకునే విధంగా రూపొందించాలని తెలిపారు. ఎంపికైన సి.ఆర్.పిలలో ఒకరు వ్యవసాయ జీవనోపాధులపై మరొకరు వ్యవసాయేతర జీవనోపాధులపై అవగాహన కల్పించాలన్నారు. తిరుపతిరూరల్ మండలం మండల సమాఖ్య సమావేశ మందిరములో ఈ-నారి/సిఆర్‌పిల పని విధానాలపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐబి వెంకటేష్ మాట్లాడుతూ సంఘాల లెక్కలు సభ్యుల చేతుల్లోనే ఉండేలా చూడాలన్నారు. ప్రతి 10 సంఘాలకు ఒక ఇ-నారి/సిఆర్‌పిని నియమించనున్నట్లు తెలిపారు. అలాగే 25 సంఘాలు దాటిన వీఓలలో ఇద్దరు ఈ-నారీలను జీవనోపాధులకు సంబంధించి ఇద్దరు సిఆర్‌పిలను నియమిస్తామని వివరించారు. కేటాయించిన సంఘాలలో సమావేశాలకు హాజరుకావడం, సంఘాల పుస్తకాలు రాయడం, ఆర్థిక లావాదేవీలను అనుబంధ-2లో నమోదు చేసి, వీఓఏలకు సమర్పించడం, లైవ్ మీటింగ్ డేటా లప్డేట్ చేయించడం తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. తిరుపతిరూరల్ ఏపిఎం పత్తిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇ-నారి/సిఆర్‌పిల ద్వారా సంఘాల లెక్కలు సభ్యుల చేతుల్లో ఉండేలా చేసి, ఆర్థిక అవకతవకలను అరికట్టడంతో పాటు పూర్తి పారదర్శకత సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో పార్టీ మరింత బలోపేతం

### -నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌కి అభినందనలు



తిరుపతి,జనవరి 19ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో నూతనంగా బిజెపి జాతీయ అధ్యక్షుడుగా నియమితులైన నితిన్‌నబి సారథ్యంలో పార్టీ మరింత బలోపేతంకానుందని తిరుపతి జిల్లా బిజెపి నాయకులు ఆకాంక్షించారు. దక్షిణాధి రాష్ట్రాలు బిజెపికి పట్టుకలిగి ఉంటాయని,పార్టీని ముందుకు నడిపించడంలో ఆయనకు అన్ని విధాలా శ్రీవారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షిస్తూ జిల్లా నేతలు గుండాల గోపీనాథరెడ్డి, చంద్రబాబు, ఏవన్‌మస్తాన్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, జగన్నాథం, అరుణాచలరెడ్డి, జయరామయ్య, లోకప్రభాకర్‌ర నాయుడే,వెంకటాద్రి, ధనంజయులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## 24న గ్రామ స్థాయి సంస్థాగత నిర్మాణం

### - వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి



వెంకటగిరి, జనవరి 19, ప్రభాతవార్త ఈనెల 24న ఎన్‌జీఆర్ భవనంలో రచ్చబండ, గ్రామస్థాయి నిర్మాణం కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. గ్రామ స్థాయి సంస్థాగత నిర్మాణం మరియు రచ్చబండ కార్యక్రమా నికి అసెంబ్లీ స్థాయి అవగాహన సమావేశంనకు ముఖ్య అతిథిగా మేడా రఘునాథ రెడ్డి, ఎంపీ మద్దెల గురుమూర్తి, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. వైయస్సార్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో వెంకటగిరి మున్సిపాలిటీ, రూరల్, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. వెంకటగిరి పట్టణం గ్రామాల్లో ఇటీవల మరణించిన పలువురు కుటుంబాల వారిని పరామర్శించారు. అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. చిన్నపరెడ్డిపల్లి గ్రామం, నాలుగో వార్డులలో ఆయన పర్యటించారు. అని వెంట మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాలయ్య, పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు హరికృష్ణ, నాయకులు దశరథ రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఫోటో

## ప్రజలు బుద్ధి చెప్పినా ఆగని వైసీపీ దౌర్జన్యాలు :శ్రీధర్



తడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దించిన రాష్ట్రంలో వైసీపీ దౌర్జన్యాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని సంక్రాంతి పండుగ రోజున అల్లిపూడి గ్రామానికి చెందిన బీసీ నేత బంగారయ్యను వైసీపీ నాయకులు అతి కిరాతకంగా హత్య చేశారని ఇది చాలా దుర్మార్గమని రాష్ట్ర బెస్త కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మన్ శ్రీధర్ తీవ్రంగా ఖండించారు.వైసిపి ప్రభుత్వం బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించాలని రాజకీయంగా బీసీలను అణిచివేశారనీ బీసీల ద్రోహి జగన్ మోహన్ రెడ్డి అని బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉన్న 34 శాతం రిజర్వేషల్లో కోత విధించి బీసీలను రాజకీయ పదవులకు దూరం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారం ఉన్నప్పుడు బీసీ నేతలను అక్రమ కేసులు నమోదు చేసి రాజకీయంగా ఆర్థిక లావాదేలపై దెబ్బ తీసారని రాష్ట్రంలో బీసీలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ వెంటే నడుస్తారని బీసీలకు సంక్షేమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మన్ పళని, ఏం సి డైరెక్టర్ బొమ్మన్ ఏకాంబరం, పి ఎ సి ఎస్ డైరెక్టర్ సుధాకర్, మత్స్యకార నాయకులు జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో ఆర్థిక భరోసా



తడ, జనవరి 19 ప్రభాతవార్త కెనరా బ్యాంక్ ఖాతాదారులు ప్రతి ఒక్క రు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పి ఎం జె జె బి వై, పీఎం ఎస్బిఐ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ యువరాజ్ పిలుపునిచ్చారు. తడ మండలం బీవీ పాలెం పాలెంకి చెందిన దేవన్ ప్రమాదవశాత్తు మరణించారు. పిఎంఎస్‌బివై పథకం నమోదు కాబడి ఉండడంతో వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు భార్యకు అందజేశారు. తడ ఏపీఎం రాజారెడ్డి, సీసీ జనార్ధన్, సర్పంచ్ ప్రకాష్, ముని చంద్ర, సతీష్‌లు పాల్గొన్నారు.

## పశు వైద్యశిబిరాలను ప్రారంభించిన సంచి కృష్ణయ్య



పెళ్లకూరు, జనవరి 19, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం రైతులు యొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని పశు ఆరోగ్య వైద్యాధికా రులను ఆదేశం చారు. దీనిలో భాగంగా సోమవారం పెళ్లకూరు మండలంలోని కొత్తూరు, చావాలి గ్రామాలలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పి. ధనుంజయతో పాటు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 800 పశువులకు నట్టల నివారణ 1630 గొర్రెలు, మేకలకు నట్టల నివారణపై మందులు తాగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్‌లు అమరావతి, టి. బాలాజీ, పశు వైద్య సహాయకులు సుబ్రహ్మణ్యం, మణికంఠ, శ్యామ్ కుమార్, పెంచలమ్మ, వసుంధర, వెంకటేష్, సునీల్, ముకుంద, కాళీ చరణ్ పాల్గొన్నారు.

## ఎస్ఐను సన్మానించిన పెళ్లకూరు బిజెపి నాయకులు



పెళ్లకూరు, జనవరి 19, ప్రభాతవార్త: పెళ్లకూరు మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ ఆదిలక్ష్మిని అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు వరుసుగా కలుస్తూ స్వాగత సత్కారాలు చేస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడు మండల బిజెపి నాయకులు అధ్యక్షుడు కలిచేటి నరసింహులుతో కలిసి ఎస్ఐ ఆదిలక్ష్మిని స్వాగత సన్మానాలు చేయడం జరిగింది. అనంతరం మండలంలో మహిళల భద్రత, యువకులు మద్యానికి బానిసలు కావడం విషయంలో కఠినంగా వ్యవహరించాలని విజ్ఞాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షులు గోగుతట్టు మురళి, ఉపాధ్యక్షులు ఎం వీరయ్య, జనరల్ సెక్రెటరీ రమణ, భారత్ కుమార్, వి వరలక్ష్మి, డి కవిత, గురవయ్య కంచి నవీన్, సుబ్బలయ్య, రాఘవయ్య పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలలలో ఘర్షణ : 19 మందిపై కేసు నమోదు

బాలాయపల్లి, జనవరి 19, ప్రభాతవార్త మండలంలోని మన్నూరు గ్రామంలో సంక్రాంతి సంబరాలు జరిగిన ఘర్షణలో 19 మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కామినేని గోపి తెలిపారు. ఒక వర్గానికి చెందిన 12 మంది, మరో వర్గానికి చెందిన ఏడు మంది పై కేసులు పెట్టినట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన వాడిని రిమాండ్ నిమిత్తం కోర్ట్ హాజరు పరిచినట్లు చెప్పారు.

## యోగి వేమన్న జయంతి



వాకాడు, జనవరి 19, ప్రభాతవార్త మండల కేంద్రమైన వాకాడు మండల పరిషత్ కార్యాలయంలోని సోమవారం యోగి వేమన జయంతి వేడుకను ఘనంగా నిర్వహిం చారు. యోగి వేమన్న జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల పరిషత్ ఏఓ శ్రీనివాసులు మాట్లాడుతూ వేమన్న గొప్ప మహాకవి ఆయన రాసిన శతకాలను ఇప్పటికి చెప్పుకుంటు న్నామన్నారు. వేమన రాసిన అనేక గొప్ప సూక్తులు, పద్యాలు ఒకరికొకరు చెప్పుకుంటున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, సీనియర్ సహాయకులు రవి కుమార్, మండల పరిషత్తు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రీ-సర్వే పైలట్ ప్రాజెక్టు కింద గ్రామం ఎంపిక



పాలసముద్రం, జనవరి 19 ప్రభాతవార్త మండలంలో కొన్ని గ్రామ పంచాయతీలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని రీ-సర్వే నిర్వహించింది. ఇందులో భాగంగా మండలంలోని బాలకృష్ణాపురం గ్రామపంచాయతీ నీ పైలట్ ప్రాజెక్టు రూపంలో అమలు చేయడానికి ఎంపిక చేయడంతో ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించడానికి నగిరి ఆర్డిఓ అనుపమ సోమవారం బాలకృష్ణాపురం పంచాయతీలో రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ సరిహద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, పైలట్ ప్రాజెక్టు కింద గ్రామంలో డ్రోన్ సర్వే, జీపీఎస్ సాంకేతికత ద్వారా ప్రతి పొలం కొలతలు తీసుకొని డిజిటల్ మ్యాపులు రూపొందించామని భూ రికార్డుల్లో ఉన్న పొరపాట్లను సరిదిద్దడంతో పాటు రైతులకు స్పష్టమైన హక్కుల పత్రాలు అందించనున్నామని అన్నారు.ప్రస్తుతం అనేక గ్రామాల్లో భూ సరిహద్దుల విషయంలో వివాదాలు నెలకొని రైతులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితు లకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది.ముందుగా ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని అమలు చేసి, వచ్చిన అనుభవాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నగిరి ఆర్డీవో అనుపమ తెలిపారు.ఈ కార్యక్రమంతో భూ వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో భూ లావాదేవీలు మరింత సులభంగా మారనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రిషి వర్మ రెవిన్యూ ఇన్స్పెక్టర్ దేవి

## మామిడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం



రైల్వేకోడూరు, జనవరి 19 ప్రభాతవార్త రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న ఉద్యాన రైతులను ఆదుకుంటామని తిరుపతి జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి అన్నారు. సోమవారం రైల్వే కోడూరు మండలంలోని రాజనగర్ లో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని ఉద్యాన పంటల రైతులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు రాబోయే రోజుల్లో నష్టపోకుండా ఆదర్శవంతమైన పంటలు వేసి ఆదాయం వచ్చే మార్గాలను తెలియజేస్తామని అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి,పుల్లంపేట, పెనగలూరు,ఓబులవారిపల్లి లో ఉన్న రైతులు చక్కటి పాడిపంటలను ప్రసిద్ధి చెందినదిగా ఉన్నదని ప్రతి రైతు నష్టపోకుండా వేసిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలిపారు. అరటి బొప్పాయి మామిడి తో పాటు పంటలు వేసే రైతులకు పంటలు బాగా పండించుకునే విధివిధానాలను తెలియజేసి ప్రతి రైతు పడిన కష్టానికి ఫలితంగా ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పిస్తుందని అన్నారు. మార్కెట్ చైర్మన్ పగడాల వరలక్ష్మి, కోడూరు హార్టికల్చర్ అధికారులతో పాటు పై మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.